పరకాల : పోస్టర్లను ఆవిష్కరిస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

'లక్ష డప్పులు-వేల గొంతులు' ప్రదర్శనను విజయవంతం చేయాలి

పరకాల/కమలాపూర్, ఫిబ్రవరి 2 : ఎమార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ ఈ నెల 7న తలపెట్టిన లక్ష డప్పులు వేయి గొంతుల మహా ప్రదర్శనలో ప్రతి మాదిగ బిడ్డ పాల్గొని విజయవంతం చేయాలని రాష్ట్ర కార్యదర్శి ఏకు శంకర్ పిలుపునిచ్చారు. మండలంలోని నాగారం గ్రామంలో కార్యక్రమ వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మాది గల ఆత్మగౌరవానికి ప్రతీక అయిన డప్పును ప్రపంచానికి చాటి చెప్పేలా లక్షలా దిగా తరలిరావాలని కోరారు. హైదరాబాద్‌లో నిర్వహించనున్న ఈ కార్యక్రమా నికి ప్రతి ఒక్కరు డప్పుతో హాజరుకావాలన్నారు. కార్యక్రమంలో పసుల రాజశే ఖర్, పసుల రవి, చిలివేరు సాంబయ్య, రామంచ ఆదినారాయణ, రాజేశ్, భీమ రాజు, మధూకర్, శంకర్, శ్రీనివాస్, రమేశ్, రత్నాకర్ పాల్గొన్నారు. కమలాపూ ర్‌లోని అంబేద్కర్ విగ్రహం వద్ద ఎమ్మార్పీఎస్ నాయకులు వాల్‌పోస్టర్‌ను ఆవి ష్కరించారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు ముత్యాల రమేశ్, చిలు వేరు సంపత్, అంకిల్ల రాజు, రవీందర్, రమేశ్, ప్రసాద్, కుమార్, వెంకటేశ్వర్లు, వినోద్, శోభన్, శ్రీను పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

వరంగల్, ఫిబ్రవరి 2 : రోడ్డు విస్తరణలో భాగంగా 11 కేవీ లైన్ మార్పు పనుల నేపథ్యంలో సోమవారం ఉదయం 11 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు కాజీపేటలోని పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు ఎన్పీడీసీ ఎల్ అధికారులు ప్రకటనలో తెలిపారు. విష్ణుపురి వాటర్ ట్యాంక్ ప్రాంతం, పోలీస్ స్టేషన్, సాయిపుష్పరాజ్ కాంప్లెక్స్ ఏరియా, సోమిడి రోడ్డు, వెంకటాద్రి నగర్, రహ్మత్‌నగర్, సోమిడి, కాజీపేట మెయిన్ రోడ్డు, రైల్వే స్టేషన్ ఏరియాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నామని, ప్రజలు సహకరించాలని కోరారు.

రోడ్డుపై పారుతున్న మురుగు నీరు

పట్టించుకోని అధికారులు

రోడ్డుపై పారుతున్న మురుగు నీరు

హసన్‌పర్తి, ఫిబ్రవరి 2 : మండలంలోని అనంతసాగ ర్‌లో డ్రైనేజీ నుంచి మురుగు నీరు నేరుగా సీసీ రోడ్డు పైకి వస్తున్నది. దీంతో రోడ్డుపై వెళ్తున్న వాహనదా రులు, బాటసారులు దుర్వా సన భరించలేకపోతున్నా మని వాపోతున్నారు. అటు వైపు వెళ్లాలంటేనే జంకుతు న్నారు. ఇదే గ్రామ శివా రులో ఎస్సార్ యూనివర్సిటీ ఉండడంలో ఉదయం 9 గంటలు సాయంత్రం 5 గంటలు అయితే చాలు వాహనాలతో ఈ దారి రద్దీగా ఉంటుంది. రాత్రి వేళల్లో వాహనాలు దారులు రోడ్డుపై ఉన్న మురుగు నీటిని గమనించక బైకులు అదుపు తప్పి ప్రమాదాలకు గురవుతున్నారు. పది రోజుల్లోనే పదుల సంఖ్యలో వాహన దారులు అదుపు తప్పి ప్రమాదాలకు గురయ్యారు. ఎన్ని సార్లు సంబంధింత అధి కారులకు చెప్పినా పట్టించుకోవడం లేదని కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేస్తు న్నారు. రోడ్డుపైకి మురుగు నీరు రాకుండా వెంటనే అధికారులు చర్యలు తీసు కొని ప్రమాదాల నుంచి కాపాడాలని కాలనీ వాసులు వేడుకుంటున్నారు.

అంబేద్కర్ విగ్రహం ఎదుట నినాదాలు చేస్తున్న నాయకులు

ఎస్సీ వర్గీకరణకు మద్దతుగా ర్యాలీ

మడికొండ, ఫిబ్రవరి 2 : ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ పిలుపుమేరకు ఎస్సీ వర్గీకరణకు మద్దతుగా మడికొండలో జాంబవ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం భారీగా డప్పు ర్యాలీ నిర్వహించారు. సినీ గేయ రచయిత మిట్టపల్లి సురేందర్ ఎస్సీ కాలనీ కమ్యూనిటీ హాల్ నుంచి అంబేద్కర్ సెంటర్ వరకు డప్పు చప్పుళ్లతో ర్యాలీగా వెళ్లి అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఎస్సీ వర్గీకరణ వెంటనే అమలు చేయాలని ఫిబ్రవరి 7వ తేదీన చేపట్టే చలో హైదరాబాద్ లక్ష డప్పులు-వేల గొంతులు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్ర మంలో ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకుడు మంద కుమార్, రాష్ట్ర నాయకుడు బండారి సురేందర్, ప్రొఫెసర్ పుల్ల శ్రీనివాస్, స్వేరోస్ రాష్ట్ర నాయకుడు పుల్ల కిషన్, జాంబవ సంఘం నాయకులు అరూరి వెంకటేశ్వర్లు, వస్కుల దేవేందర్, రాసమల్ల వెంకటస్వామి, వస్కుల పెద్దరాజు, గడ్డం శ్రీనివాస్, వస్కుల నాగరాజు, అరూరి మోహన్ రావు, గడ్డం కుమారస్వామి పాల్గొన్నారు.

'కొత్త పొద్దు కోసం' కవితా సంపుటి ఆవిష్కరణ

పోచమ్మమైదాన్, ఫిబ్రవరి 2: ప్రముఖ కవయిత్రి, ఉపాధ్యాయురాలు గట్టు రాధికా మోహన్ రచించిన 'కొత్త పొద్దు కోసం' కవితా సంపుటిలో సమాజంలోని సమకాలిన సమస్యలు ప్రతిధ్వనించాయని ప్రముఖ కవి పొట్లపల్లి శ్రీనివాసరావు అన్నారు. తెలంగాణ రచయితల సంఘం ఆధ్వర్యంలో హనుమకొండ ప్రాక్టీసింగ్ హైస్కూల్‌లో ఆదివారం 'కొత్త పొద్దు కోసం' కవితా సంపుటిని ఆవిష్కరించారు. కార్యక్రమంలో కవి యాకూబ్, కవి పెనుగొండ సరసిజ, వీఆర్ విద్యార్థి, నెల్లుట్ల రమాదేవి, బిల్ల మహేందర్, పుప్పాల శ్రీరాం, గట్టు నవీన్‌కుమార్, కోడం కుమా రస్వామి, అస్నాల శ్రీనివాస్, యోచన్, బండారి రాజ్‌కుమార్, కార్తీక రాజు, రామా రత్నమాల, కల్యాణి, ఉదయశ్రీ పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే
ప్రకటనల విభాగం : 9182777552
HANAMKONDA 9182777563 9182777961
WARANAGAL 9182777556
JAYASHANKAR BHUPALPALLY - 9182777135
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777557
JANGAON - 9182777565

పైసలివ్వనిదే ఫైలు కదలదు

- తహసీల్దార్ కార్యాలయంలో పనికో రేటు
- బ్రోకర్లు చెబితేనే పని పూర్తి

కమలాపూర్ తహసీల్దార్ కార్యాలయం

కమలాపూర్, ఫిబ్రవరి 2 : పహాణి నకలైనా, భూమి రిజిస్ట్రేషనైనా, ఫ్యామిలి సర్టిఫికెట్, పట్టా భూమిలో తప్పు ఒప్పులను సరిచేయాలన్నా ఇలా పని ఏదైనా.. పైసలివ్వనిదే ఫైలు కదలదు. ప్రతి పనికో రేటు.. బ్రోకర్లు చెబితేనే పని పూర్తి చేయడం.. లేదంటే పనులు పెండింగ్ పెడుతూ తహసీల్దార్ కార్యాలయం చుట్టూ తిప్పుకుంటున్నారనే ఆరోపణలు ఉన్నాయి. కమలాపూర్ జిల్లా కేంద్రానికి సమీప మండలం కావ డంతో భూముల ధరలు భారీగా పెరిగాయి. కోట్లలో భూముల ధరలు పలుకుతుండడంతో సమస్యల పరి ష్కారం కోసం వచ్చే వారికి పని పూర్తి కావాలంటే భూముల ధరలను బట్టి ఖర్చు అవుతుందని నిర్ణయి స్తున్నట్లు తెలిసింది. తహసీల్దార్ కార్యాలయానికి మండలంలోని ఇరవై మూడు గ్రామాల నుంచి భూ సమస్యల కోసం అనేక మంది వస్తుంటారు. పహాణి నకలు, భూ రికార్డులు, రికార్డుల్లో ఉన్న తప్పు ఒప్పు లను సరిచేసుకునేందుకు, అధికారులను సంప్రదించా ల్సిందే. అటెండర్ నుంచి ఆఫీసర్ వరకు మామూళ్లు ముట్టజెప్పనిదే ఎలాంటి పని జరగడం లేదని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తహసీల్దార్ కార్యాల యంలో ఉండాల్సిన భూ రికార్డులు బ్రోకర్ల వద్ద ఉంటుండడంతో రికార్డుల్లో ఎవరు పట్టాకు ఉన్నారో వారే సంబంధిత సర్వే నంబర్ చూసి చెబుతున్నట్లు తెలిసింది. ఏదైన భూ పంచాయితీ అధికారుల వద్దకు వస్తే భూమి ధరను బట్టి రేటు నిర్ణయించి ఇంత ఇస్తేనే పని అవుతుందని తెగేసి చెబుతున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. వేలకు వేలు వసూళ్లు చేసేందుకు ఏజెం ట్లను పెట్టుకుని అందిన కాడికి గుంజుతున్నట్లు విమ ర్శలు గుప్పుమంటున్నాయి. భూ సమస్య పరిష్కారం కోసం ఓ బాధితుడు కార్యాలయంలో కొందరికి డబ్బులు ఇచ్చి పనిచేసుకుంటే తనకెందుకు డబ్బులు ఇవ్వలేదని మరికొంత మంది సిబ్బంది బాహాటంగా నిలదీసినట్లు చర్చ జరుగుతున్నది. పదిహేను రోజు లుగా తహసీల్దార్ సెలవులో వెళ్లడంతో కార్యాల యంలో మామూళ్లకు తెరలేపి పైసలిస్తేనే పని చేస్తు న్నట్లు బాధితులు తెలిపారు. జిల్లా ఉన్నతాధికారులు తహసీల్దార్ కార్యాలయంలో జరుగుతున్న అవినీతిపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు.

బీఆర్ఎస్ నాయకుడు శ్రీనివాస్ మృతి

శ్రీనివాస్ (ఫైల్)

హసన్‌పర్తి, ఫిబ్రవరి 2 : మండలంలోని మల్లా రెడ్డి పల్లెకు చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయ కుడు, మాజీ సర్పంచ్ బయ్యగోని శ్రీనివాస్ అనా రోగ్యంతో ఆదివారం మృతి చెందాడు. శ్రీనివాస్ మృతి బీఆర్ఎస్‌కు తీరని లోటని, ఆయన కుటుం బాన్ని పార్టీ అన్ని విధాలా ఆదుకుంటుందని మండ లాధ్యక్షుడు బండి రజనీకుమార్ అన్నారు.

జాతీయ రహదారి పక్కనే చెత్త డంపింగ్ చేసిన జీపీ సిబ్బంది

జాతీయ రహదారి పక్కనే చెత్త డంప్

- డంపింగ్ యార్డులను వినియోగించుకోని జీపీ సిబ్బంది
- పట్టించుకోని పంచాయతీ అధికారులు

శాయంపేట, ఫిబ్రవరి 2 : పల్లెలను కడిగిన ముత్యంగా తీర్చిదిద్దేందుకు గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రతి పల్లెలో డంపింగ్ యార్డు, సెగ్రిగేషన్ షెడ్డు నిర్మించింది. ప్రతిరోజూ గ్రామాల్లో చెత్తను సేకరించి తడి, పొడి చెత్తను వేరు చేసి డంపింగ్ యార్డు తరలించేది. దీంతో పల్లెలు పరిశుభ్ర వాతావరణం నెలకొంది. కానీ కాంగ్రెస్ రాష్ట్రంలో అధికారం చేపట్టాక చెత్తను డంపింగ్ యార్డులకు తరలిం చకుండా రోడ్డు పక్కనో, మరో చోటనో పడవేస్తున్నారు. దీంతో దుర్గంధం నెల కొంటున్నది. గ్రామాల్లో సేకరించిన చెత్తను డంపింగ్ యార్డులకు చేర్చాల్సి ఉంది. కానీ గ్రామాల్లో ఎక్కడా డంపింగ్ యార్డులు చెత్త లేక నిరుపయోగంగా కనిపిస్తు న్నాయి. ఇంటింటి నుంచి ట్రాక్టర్‌లో సేకరించిన చెత్తను డంపింగ్ యార్డుల్లో పోయాల్సి ఉంది. ఇక్కడ తడి, పొడి చెత్తను వేర్వేరుగా వేయాల్సి ఉన్నది. కానీ కొంత కాలంగా డంపింగ్‌యార్డులను పట్టించుకున్న దాఖలాలు లేవని ప్రజలు అంటున్నారు. గ్రామాల్లో చెత్త సేకరణ కరువైందని చెబుతున్నారు. పారిశుధ్య చర్యలే గ్రామాల్లో అంతంత మాత్రంగా జరుగుతున్నాయంటున్నారు. పల్లెల్లో ఎక్క డపడితే అక్కడ చెత్త దర్శనమిస్తున్నట్లు ఆరోపిస్తున్నారు. మాందారిపేట శివారులో జాతీయ రహదారికి పక్కనే డంపింగ్‌యార్డు నిర్మించారు. కానీ హైవే పక్కనే చెత్తను డంప్ చేస్తున్నారు. దీంతో ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నట్లు వాపో యారు. అయితే మాందారిపేటలో డంపిగ్‌యార్డులో కంపోస్ట్ ఎరువు తయారీ చేస్తున్నట్లు కనిపిస్తున్నది. గ్రామాల్లో రోజువారీగా చెత్తను సేకరించి డంపింగ్ యార్డులకు తీసుకురావాల్సిన పంచాయతీ అధికారులు పట్టించుకోవడం లేదం టున్నారు. చాలా గ్రామాల్లో ఇదే పరిస్థితి నెలకొనడంతో డంపింగ్ యార్డులు వృథాగా మారుతున్నట్లు జనం వాపోతున్నారు. ఎప్పటికప్పుడు పారిశుధ్య చర్యలు చేపట్టి పల్లెలను పరిశుభ్రంగా ఉంచేందుకు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

మాందారిపేట డంపింగ్‌యార్డు ఇదే

అంతర్జాతీయ ఖోఖో రెఫరీ రమేశ్‌ను సన్మానిస్తున్న అజీజ్‌ఖాన్

అంతర్జాతీయ ఖోఖో రెఫరీ రమేశ్‌కు సన్మానం

హనుమకొండ చౌరస్తా, ఫిబ్రవరి 2 : హనుమకొండ స్పోర్ట్స్ అథారిటీలో ఖోఖో కోచ్‌గా పనిచేస్తున్న రమేశ్ ఇటీవల న్యూఢిల్లీలో జరిగిన ప్రథమ ప్రపంచ ఖోఖో పోటీలకు రెఫరీగా వ్యవహరించారు. ఈ సందర్భంగా ఆదివారం జవహ ర్‌లాల్ నెహ్రూ స్టేడియం(జేఎన్ఎస్)లో రమేశ్‌ను హనుమకొండ జిల్లా గ్రంథా లయ సంస్థ ఛైర్మన్, ఉమ్మడి వరంగల్ జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ అధ్యక్షుడు మహ్మద్ అజీజ్‌ఖాన్ ఘనంగా సన్మానించారు. అనంతరం ఆయన మాట్లా డుతూ.. హనుమకొండకు చెందిన రెఫరీగా అంతర్జాతీయ స్థాయి రమేశ్ వ్యవహ రించడం ఓరుగల్లు క్రీడారంగానికి స్ఫూర్తిదాయకమన్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లా ఖోఖో అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి తోట శ్యాంప్రసాద్ మాట్లాడుతూ.. జిల్లా ఖోఖో అసోసియేషన్ క్రీడాకారులతోపాటు రెఫరీలను ప్రోత్సహించడం మూలంగా అంతర్జాతీయ స్థాయి ఫలితాలు రావడం సంతోషదాయకమన్నారు. సన్మాన గ్రహీత, అంతర్జాతీయ ఖోఖో రెఫరీ రమేశ్ మాట్లాడుతూ.. లక్ష్యానికను గుణంగా నిష్పక్షపాతంగా విధులు నిర్వర్తించడంతోనే అంతర్జాతీయ స్థాయికి ఎంపికైనట్లు చెప్పారు. కార్యక్రమంలో తెలంగాణ హ్యాండ్ బాల్, రెజ్లింగ్ అసోసి యేషన్ ప్రధాన కార్యదర్శులు శ్యామల పవన్‌కుమార్, మహ్మద్ కరీం, తెలంగాణ ఖోఖో అసోసియేషన్ రెఫరీ బోర్డ్ ఛైర్మన్ కుసుమ సదానందం, నిర్వహణ కార్య దర్శి రమణ, ఖోఖో అసోసియేషన్ బాధ్యులు రాంబాబు, స్వప్న, వివిధ క్రీడా సంఘాల బాధ్యులు సృజన్‌కాంత్, సారంగపాణి, బిన్నీ లక్ష్మణ్ పాల్గొన్నారు.

రూ.12.75లక్షల వరకు ఐటీ మినహాయింపు శుభ పరిణామం

హనుమకొండ చౌరస్తా, ఫిబ్రవరి 2 : బడ్జెట్‌లో ఉద్యోగులకు రూ.12.75 లక్షల వరకు ఆదాయ పన్ను చెల్లింపు మినహాయించడం మంచి పరిణామమే అని తెలంగాణ రెవెన్యూ ఎంప్లాయిస్ నాన్ గెజిటెడ్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు కొండమల్ల రవి అన్నారు. ఆదివారం హనుమకొండ పబ్లిక్‌గార్డెన్‌లో నిర్వహిం చిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర ఉపాధ్యక్షుడు భూక్యా నరసింహా నాయక్, కోశాధికారి మహ్మద్ సలీం పాషా, మారుపట్ల మల్ల య్య, కార్యవర్గ సభ్యులు గొట్టిముక్కల సాంబరాజు, గుంటుక ఐలయ్య, వరంగ ల్ జిల్లా అధ్య క్షుడు భూక్యా కన్నానాయక్, సహాయ కార్యదర్శి పిట్టల సాంబయ్య, జనగామ జిల్లా అధ్యక్షుడు మట్టపెల్లి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

శ్రీసాయిప్రీతంకు చెస్ ఫిడే రేటింగ్

హనుమకొండ చౌరస్తా, ఫిబ్రవరి 2 : స్థాయి శ్రీ సాయి ప్రీతం చెస్ అంతర్జా తీయ ఫిడే రేటింగ్ సాధించాడు. ఫాతిమానగర్‌కు చెందిన కవిత-కృష్ణమూర్తి దంపతుల కుమారుడు శ్రీసాయి ప్రీతం సెయింట్ గ్యాబ్రియల్ స్కూల్‌లో ఐదో తరగతి చదువుతున్నాడు. కోచ్ శ్రీకాంత్ వద్ద ఓనమాలు నేర్చుకొని ఇటీవల ఆంధ్రప్రదేశ్‌లోని పెద్దాపురంలో నిర్వహించిన 13వ స్కూల్ గేమ్స్ చెస్ చాంపి యన్‌షిప్ పోటీల్లో పాల్గొని 1547 ఫిడే-ఏలో రేటింగ్ సాధించినట్లు వరంగల్ జిల్లా చెస్ అసోసియేషన్ కార్యదర్శి కన్నా తెలిపారు.

అంబేద్కర్ సంఘం బలోపేతానికి కృషి చేయాలి

హనుమకొండ చౌరస్తా, ఫిబ్రవరి 2 : సంఘం బలోపేతానికి కృషి చేయాలని తెలంగాణ అంబేద్కర్ యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు చిట్యాల బాబు అన్నారు. ఆదివారం హనుమకొండ పబ్లిక్‌గార్డెన్‌లో జరిగిన సమావేశంలో బాబు మాట్లాడారు. డాక్టర్ నవీన్‌కుమార్ మాట్లాడుతూ.. పదవులతో పాటు వాటికి న్యాయం చేసే దిశగా సభ్యులు ముందుకెళ్లాలని చెప్పారు.

సూరంపేట-మాందారిపేట కాజ్‌వేపై సీసీతో పనులు చేసిన దృశ్యం

వంతెన.. అంతేనా?

- అరకోటి నిధులు.. సీసీతో పనులు సరి
- పైపులు వేసి పనులు చేస్తే కొట్టుకుపోతాయట..

శాయంపేట, ఫిబ్రవరి 2 : మండలంలోని సూరం పేట గ్రామ ప్రజలకు వంతెన.. అంతేనా అన్న పరిస్థితి నెలకొంది. ప్రతి యేడు వానాకాలంలో క్యాజువేపై వరద ఉధృతితో రాకపోకలు నిలిచిపోతున్నాయి. దీంతో ప్రజలు అత్యవసర పనులు, వైద్యానికి నగరా నికి వెళ్లలేక అవస్థలు పడుతున్నారు. రూ.50లక్షలతో పనులు జరిగాయి. కానీ వంతెన నిర్మాణం లేకపోగా కాజ్‌వేపై కేవలం సీసీ రోడ్డు వేసి మమ అనిపించారని సూరంపేట వాసులు వాపోతున్నారు. సూరంపేట-మాందారిపేట మధ్య ఉన్న కాజ్‌వే(లోలెవల్ బిడ్జి) శాయంపేటకు రావడానికి, పరకాల, హనుమకొండకు వెళ్లడానికి దగ్గర దారి. ఈ క్రమంలో వానాకాలంలో ఎగువ నుంచి వచ్చే వరద కాజ్‌వేపై ప్రవహిస్తూ రోజుల తరబడి రాకపోకలు నిలిచిపోతున్నాయి. అత్య వసర పనుల కోసం మరో దారిలో వ్యయ ప్రయాస లకోర్చి వస్తున్నట్లు ప్రజలు వాపోతున్నారు. ఈ క్రమంలో ఇక్కడ బ్రిడ్జి నిర్మాణానికి గత ప్రభుత్వం రూ.50లక్షలు మంజూరు చేసింది. సూరంపేటతో పాటు పెద్దకోడెపాక, వసంతాపూర్, పత్తిపాక గ్రామాల పరిధిలోని కాజ్‌వేలపై వంతెనల నిర్మాణానికి నిధులు ఇచ్చింది. ఒకేరోజు ఈ నాలుగు చోట్ల శంకుస్థాపన చేసి పనులను ప్రారంభించారు. అయితే కొద్ది రోజుల క్రితం సూరంపేట కాజ్‌వే పనులను అధికారులు పూ ర్తిచేశారు. స్పెషల్ పంచాయతీరాజ్ ఇంజినీరింగ్ అధి కారుల ఆధ్వర్యంలో పనులు జరిగాయి. కానీ వంతెన నిర్మించకుండా ఉన్న కాజ్‌వేపై సీసీ రోడ్డు వేశారు. పక్కన సిమెంట్ స్తంభాలేశారు. కాజ్‌వేపై పైపులు వేసి వరద నీళ్లు వెళ్లేలా పనులు జరగాల్సి ఉందని గ్రామ స్తులు చెప్పారు. కానీ అలా చేయకుండా అదే లోలె వల్ వంతెనపై సీసీ పనులు మాత్రమే చేశారన్నారు. కాగా, కాజ్‌వే పనులు పూర్తయ్యాయని స్పెషల్ పీ ఆర్ ఏఈ రాజేశ్ చెప్పారు. పైపులు వేసి బ్రిడ్జి నిర్మా ణం చేస్తే వరదకు కొట్టుకుపోతాయని కొత్త నిర్వచనం చెప్పారు. పనులు చేసేందుకు రైతులు సహకరించలే దని ఇవ్వలేదన్నారు. రూ.50లక్షలతో బ్రిడ్జి నిర్మాణం జరగదని చెప్పారు. ఇక్కడ చుట్టూ ఉన్న ఐదు బావు లకు అడ్డు గోడలు నిర్మించామని తెలిపారు. క్యాజు వేపై పైపులు వేసి నీళ్లు వెళ్లేలా నిర్మాణ పనులు చేయాల్సి ఉన్నా, మళ్లీ లో లెవల్ సీసీ వేసి ఎందుకు జరిపించారని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా పైపులు వేయాలని కోరుతున్నారు.

పైపులు వేసి బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలి..

- అడుప ప్రభాకర్, గ్రామస్తుడు, సూరంపేట

సూరంపేట గ్రామ స్తులు ఎన్నో ఏండ్లుగా మాందారిపేట-సూ రంపేట మధ్య ఉన్న కాజ్‌వేపై శాయంపే టకు వైద్య సేవలు, అ త్యవసర పనుల కోసం నిత్యం వెళ్లి వస్తుంటా రు. గత సర్కారు వం తెన నిర్మాణానికి రూ.50లక్షలు కేటాయించింది. వం తెన నిర్మాణం జరిగితే మా సమస్య పరిష్కారం అవు తుందని సంతోషపడ్డాం. కానీ తీరా కాజ్‌వేపై పైపులు వేయకుండా సీసీ రోడ్డు వేసి పనులు చేశారు. దీని వల్ల ప్రయోజనం ఏమీ లేదు. మళ్లీ వరదలు వస్తే కాజ్‌వే దాటడం కష్టం. పైపులు వేస్తే ఎందుకు కొట్టుకుపో తాయో పీఆర్ అధికారులే చెప్పాలి. రూ.50లక్షలు పైపులు వేసేందుకు సరిపోవా? మళ్లీ ఎన్నేండ్లు వరద కష్టాలు అనుభవించాలో అర్థం కావడం లేదు. ఇప్ప టికైనా పైపులు వేసి పనులు జరిపించేలా చర్యలు తీసు కోవాలని ఉన్నతాధికారులను కోరుతున్నాం.

అలరించిన సకల కళా సాంస్కృతిక విభావరి

హనుమకొండ చౌరస్తా, ఫిబ్రవరి 2 : ఓరుగల్లు సీనియర్ కళాకార్స్ సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో హనుమకొండలోని కాళోజీ కళాక్షేత్రంలో ఆదివారం నిర్వహించిన సకల కళా సాంస్కృతిక విభావరి ఆహుతులను అలరించాయి. మొదటిసారిగా కాళోజీ కళాక్షేత్రంలో శాస్త్రీయ నృత్యాలు, కూచిపూడి, భరతనాట్యం, జానపద సంగీతం, పాటలు, నృత్యాలు, ఆర్కెస్ట్రా, హాస్యలహరి, పౌరాణికం, మైమ్, మిమిక్రీ, మ్యాజిక్ షోలు, చిందు యక్షగానం, గొల్ల సుద్దులు, మంద హెచ్చుల, శారద కథలు, బోనాల కోలాటంతో కళాకారులు ఆడియన్స్‌ను మంత్రముగ్ధులను చేశారు. ఈ సందర్భంగా ఓరుగల్లు సీనియర్ కళాకార్స్ సేవా ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షుడు సీతాల రఘువేందర్ మాట్లాడుతూ.. పేద కళాకారులను ప్రోత్సహిం చేందుకే ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కళాకారులు ఉత్సా హంగా పాల్గొని వారి ప్రతిభ చాటారన్నారు. సమావేశంలో మహిళా అధ్యక్షు రాలు మాదం పద్మజాదేవి, ప్రధాన కార్యదర్శి ఆలేటి శ్యాంసుందర్, సంయుక్త కార్యదర్శులు పిట్టల మధుసూదన్, నల్ల లక్ష్మీనారాయణ, బిటవరం శ్రీమన్నారా యణ, వెంకట పద్మావతి, విప్పనపల్లి రవికుమార్ పాల్గొన్నారు.

కార్పొరేట్ శక్తులకే కేంద్ర బడ్జెట్ భరోసా

సమావేశంలో మాట్లాడుతున్న ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు సారంగపాణి

వరంగల్, ఫిబ్రవరి 2 : కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశ పెట్టిన బడ్జెట్ కార్పొ రేట్ శక్తులకే భరోసా ఇచ్చిందని ఏఐటీ యూసీ జిల్లా అధ్య క్షుడు వేల్పుల సారంగపాణి విమ ర్శించారు. ఆది వారం ఏఐటీయూసీ జిల్లా కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. బడ్జెట్ పేద ప్రజల నడ్డి విరిచేలా ఉందన్నారు. దేశ ప్రజలను వంచన చేసి కార్పొరేట్ శక్తులకు ఊడిగం చేసేలా ఉందని మండిపడ్డారు. దేశ సమ్మిళిత వృద్ధిని పట్టించు కోలేదన్నారు. ఈ బడ్జెట్‌తో బీజేపీ చెబుతున్న వికసిత్ భారత్ ఏలా సాధ్యమవుతుందో అర్థం కావడం లేదన్నారు. ఎన్నికల జరిగే రాష్ట్రా లపై వరాల జల్లు కురిపించి మిగతా రాష్ట్రాలపై వివక్ష చూపారని విమర్శించారు. రాష్ట్రం నుంచి 8 మంది బీజేపీ ఎంపీలు ఉన్నప్పటికీ కేంద్ర బడ్జెట్‌లో రాష్ట్రానికి తీసుకువచ్చింది ఏమీ లేదన్నారు. రాష్ట్ర ప్రజలు దీనిని గమనిస్తున్నారన్నారు. సమావేశంలో ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి జక్కు రాజుగౌడ్, నాయ కులు బత్తిని సదానందం, రామ్మూర్తి, కర్రె లక్ష్మణ్, కుంటి రాజేందర్, రాములు, ఆధార్ రమేశ్ పాల్గొన్నారు.

బాల్య వివాహాల నిర్మూలనకు కృషి చేయాలి

పిల్లలకు నోట్‌బుక్స్ పంపిణీ చేస్తున్న అనితారెడ్డి

వరంగల్, జన వరి 2 : బాల్య వివా హాల నిర్మూలనకు సమాజంలో ప్రతి ఒక్కరూ సమష్టిగా కృషి చేయాలని అనురాగ్ హెల్పింగ్ సొసైటీ ఛైర్మన్ అని తారెడ్డి అన్నారు. ఆదివారం బాలస దనంలో బాల్య వివాహాల వల్ల కలిగే నష్టాలపై జరిగిన అవగాహన సదస్సులో ఆమె మాట్లాడుతూ.. బాల్య వివాహాలు బాలికల భవిష్యత్‌ను దెబ్బతీస్తాయ న్నారు. ఆరోగ్య సమస్యలతో పాటు ఆర్థిక, విద్యా సమస్యలు వస్తాయన్నారు. గ్రామ స్థాయిలో బాల్య వివాహాల నిర్మూలనకు ప్రతి ఒక్కరు కృషి చేయాల న్నారు. బాల్య వివాహాలపై సమాజంలో అవగాహన కలిగించాల్సిన అవసరం ఉందన్నారు. ఫంక్షన్ హాళ్ల నిర్వాహకులు తప్పనిసరిగా వధూవరుల బర్త్ సర్టిఫి కెట్ తీసుకొని నిర్ధారించుకున్న తర్వాతే హాల్ ఇవ్వాలన్నారు. బాల్య వివాహ లను ప్రోత్సహించడం చట్టరీత్యా నేరమన్నారు. బాల్యాన్ని బుగ్గిపాలు చేసుకో కుండా చక్కని భవిష్యత్‌ను ప్రణాళికలతో తీర్చిదిద్దుకోవాలన్నారు. అనంతరం పిల్లలకు నోట్ బుక్స్, పండ్లు పంపిణీ చేశారు.

బాధిత కుటుంబాలకు చల్లా పరామర్శ

రేగూరి విజయపాల్‌రెడ్డిని పరామర్శిస్తున్న మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి

పరకాల, ఫిబ్రవరి 2 : బా ధిత కుటుంబా లను మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి పరామ ర్శించారు. మండలం లోని వెల్లంపల్లి గ్రామా నికి చెందిన బీ ఆర్ఎస్ నాయకుడు పెండ్యాల రవీందర్ తండ్రి సమ్మ య్య, మున్సిపాలిటీ మాజీ వైస్ ఛైర్మన్ రేగూరి విజయపాల్‌రెడ్డి తండ్రి వెంకట రెడ్డి ఇటీవల మృతి చెందారు. కాగా, చల్లా మృతుల చిత్రపటాలకు పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో నాయకులు నేతాని శ్రీనివాస్‌రెడ్డి, చందుప